(TEL1SK) (1103-1K)

B.A./B.Com./B.Sc./B.C.A./B.B.A./B.H.M. DEGREE EXAMINATION, FEBRUARY 2023

(Regular)

First Year — First Semester

Part I — Telugu – I

Paper I — GENERAL TELUGU – I (PRACHINA TELUGU KAVITHVAM)

Time : Three hours

Maximum : 75 marks

1. ఈ క్రింది పద్యాలలో ఒక దానికి ప్రతి పదార్థము వ్రాయండి : (1 × 8 = 8)

(a) కడుఁ జనువాఁడు నై పురుషకారియు దక్షుఁడునైన మంత్రి పెం
పడరఁగ రాజపుత్రుల మహాధనవంతులఁ జేసి వారితో
నొడఁబడి పక్ష మేర్పడఁగ నుండఁడుగా, ధన మెట్టివారి కిం
గడుకొని చేయకుండెనె జగన్నుత గర్వము దుర్విమోహమున్.

లేదా

(b) ఆరూఢ ప్రతిమానవిక్రమ కళాహంకార తేజోనిధిన్
శ్రీరామున్ సుగుణాభిరాముఁ దెగడన్ జేకొన్న నిన్నాజిలో
దారన్ దొంగిలి తంచు నిష్ఠురగతిన్ దండించి ఖండింప ము
న్నీ రెట్టైనను దాఁటివచ్చు నలుకన్ నేఁడెల్లి శాంతింపుమా.

2. ఈ క్రింది పద్యములలో ఒక దానికి పాదభంగం లేకుండా పూరించండి : (1 × 3 = 3)

(a) హరిమర్దింతుమొ?------ రౌద్రాకృతిన్.

(b) ఉత్తమ మధ్యమాధమ ------ దప్పకుండగన్.

3. ఈ క్రింది వానిలో నాల్గింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి : (4 × 3 = 12)

(a) వార్తయందు జగము వర్తిల్లుచున్నది.

(b) రాముడే రీతి లంకకు రాగలండు.

(c) పట్టి తెచ్చెద వడి నన్నుఁ బనుపు దేవ!

(d) పారిపోనిచ్చిన బ్రదుకుదుమయ్య.

(e) ఉపదేశం బవశ్యకర్తవ్యంబు

(f) ఏమఱకుండనె నిజకృత్యముల నెప్పుడును సమబుద్ధిన్.

4. ఈ క్రింది ప్రశ్నలలో నాల్గింటికి సంగ్రహంగా సమాధానాలు వ్రాయండి : (4 × 3 = 12)

(a) సైనికుల పట్ల, శత్రువుల పట్ల రాజు ఎలా వ్యవహరించాలి?

(b) ప్రమథ గణము దక్షుని యజ్ఞాన్ని ధ్వంసం చేయగా, అక్కడి వారు పడిన పాట్లు వ్రాయండి.

(c) పారిపోతున్న తన సైన్యమునకు నరసింహరాజు చెప్పిన ధైర్య వచనములేవి?

(d) తనను నిందించిన సీతను రావణుడు బెదించిన విధమెట్టిది?

(e) ధౌమ్యుడు పాండవులకు ధర్మోపదేశం ఎందుకు చేశారో తెల్పుము.

(f) రాజులు చేయకూడని దోషాలను వ్రాయండి.

5. ఈ క్రింది ప్రశ్నలలో మూడింటికి వ్యాసరూప సమాధానాలు వ్రాయండి : (3 × 8 = 24)

(a) నారదుడు ధర్మరాజునకు చెప్పిన రాజనీతిని సంగ్రహంగా తెల్పండి.

(b) 'దక్ష యజ్ఞం' పాఠ్య భాగ కథను తెలియజేయండి

(c) ధౌమ్యుడు పాండవులకు చేసిన ధర్మోపదేశాన్ని వివరించండి.

(d) పలనాటి బెబ్బులి కథాంశమును వ్రాయండి.

(e) 'సీతారావణ సంవాదం' ఆధారంగా మొల్ల కవితారీతులను విశ్లేషించండి.

(f) ఉద్యోగుల నియామకంలో రాజులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

6. (a) ఈ క్రింది సంధిగత రూపాలలో నాల్గింటిని విడదీసి వ్యాకరణ కార్యాలు తెలపండి : (4 × 1 = 4)

(i) దేవోత్తములు

(ii) జితేంద్రియుడు

(iii) నట్టేట

(iv) ధరణీశ

(v) వేలోక

(vi) ఫణీంద్రుడు

(b) ఈ క్రింది వానిలో నాల్గింటికి విగ్రహ వాక్యాలు వ్రాసి అవి ఏ సమాసాలో గుర్తించండి : (4 × 1 = 4)

(i) త్రిలోకములు

(ii) పుణ్యాత్ములు

(iii) ఆలుబిడ్డలు

(iv) తీవ్ర కోపులు

(v) బంధుమిత్రులు

(vi) సాహసగరిమ

(c) ఈ క్రింది పద్యాలలో ఒక దానికి అలంకారాన్ని గుర్తించి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి : (1 × 4 = 4)

(i) బాలుడు కోపంబు ప్రకటంబు గాగ

కొదమ సింగము భంగి కుప్పించి యెగిరి.

లేదా

(ii) రాజానకు విజయమూలము

రాజిత మంత్రంబు; సుస్థిరముగ దానిన్

రాజాన్వయ! రక్షించితే ధ

రాజనులకు కర్ణగోచరము గాకుండన్.

(d) ఈ క్రింది పద్య పాదాలలో ఒక దానికి గణ విభజన చేసి యతిని గుర్తించి, అది ఏ పద్యపాదమో తెల్పండి : (1 × 4 = 4)

(i) దనుజ విభుండు| వోయె నిజధామముఁ జేర సతీసమేతుడై

(ii) వదలక బుద్ధి సంచరిక వరము నోర్చి జితేంద్రియుండవై.